## క్లుప్తంగా

### సమస్యలు పరిష్కరించాలి

**మరిపెడ రూరల్:** మండలంలోని పురుషోత్త మాయగూడెంలో ఓ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్‌ను ఎన్‌హెచ్‌ఎం జిల్లా ఉద్యోగుల బృందం బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుక్మద్దిన్, జిల్ల అధ్యక్షుడు కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు కిషోర్, ఎన్‌హెచ్‌ఎం నాయకులు రాజ్‌కుమార్, సతీష్, అన్వేష్, రచన, రమ్య, వర్షిక పాల్గొన్నారు.

### బలరాంనాయక్ పూజలు



**కొత్తగూడ:** మండలంలోని గుంజేడు ముసలమ్మ ఆలయంలో మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ బుధవారం పూజలు చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు రావాలని, రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో తనను గెలిపించాలన్నారు. అందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, నాయకులు సారయ్య, చల్ల నారాయణరెడ్డి, శ్రీనివాస్, సయ్యద్, సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

### కోఆర్డినేటర్‌గా మధుసూదన్ రెడ్డి



**మహబూబాబాద్ రూరల్:** కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మండలంలోని రెడ్యాల గ్రామానికి చెందిన సామ మధుసూదన్ రెడ్డి బుధవారం నియామకం అయ్యాడు.

### మెడికల్ కళాశాల సమీపంలో మంటలు

**మహబూబాబాద్ రూరల్:** మహబూబాబాద్ మెడికల్ కాలేజీ సమీపం ప్రక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో ఎండిన మొక్కలు ఉన్న ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు మంటలు ఎగిసిపడ్డాయి. మంటలు వస్తూ గాలికి పొగ కళాశాల వైపునకు రాగా విద్యార్థులు, సిబ్బంది ఆందోళనకుగురయ్యారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ లాకవత్ అగ్నిమాపక శాఖ కార్యాలయానికి విషయాన్ని తెలియజేశారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. మంటల్లో కళాశాలకు సంబంధించిన బోర్ మోటారు, కరెంట్ తీగలు కాలిపోయాయి. పెద్ద ప్రమాదం తప్పిందని ప్రిన్సిపాల్ తెలిపారు.

### తిర్మలాపురంలో వ్యక్తిపై దాడి

**కురవి:** మండలంలోని తిర్మలాపురం గ్రామంలో మంగళవారం రాత్రి ఓ వ్యక్తిపై ముగ్గురు వ్యక్తులు దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తిర్మలాపురం గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ కొర్ని రాంబాబును చేపల చెరువుకు సంబంధించిన డబ్బుల విషయమై గుమ్మడి ఎల్లస్వామి అడిగాడు. దీంతో రాంబాబు డబ్బులు విషయం నీకెందుకు అని ఎల్లస్వామితో గొడవపడ్డాడు. ఎల్లస్వామి, దోసపాటి అశోక్, గుమ్మడి సతీష్ అనే వ్యక్తులు బహిర్భూమికి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన రాంబాబు తన తమ్ముళ్లు కొర్ని శ్రావణ్, కొర్ని అనిల్ కలిసి ఎల్లస్వామిపై దాడి చేశారు. ఈ దాడిలో ఎల్లస్వామి చేయి రెండు చోట్ల విరిగింది. ఎల్లస్వామి వెంట ఉన్న అశోక్, సతీష్ పరుగులు తీశారు. ఈగొడవ విషయమై ఎల్లస్వామి తరఫున కుమారుడు గుమ్మడి వాసు కురవి పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశాడు.

### రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలి

**డోర్నకల్/గార్ల/కేసముద్రం:** మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు రైల్వే స్టేషన్లలో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని ఎంపీ మాలోత్ కవిత దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు వినతిపత్రం అందజేశారు. బుధవారం సికింద్రబాద్ రేల్ నిలయంలో జీఎంను కలిసిన ఎంపీ కవిత వినతిపత్రం అందించి మాట్లాడారు. డోర్నకల్ స్టేషన్‌లో పద్మావతి ఎక్స్‌ప్రెస్, గార్ల రైల్వే స్టేషన్‌లో శాతవాహన, ఇంటర్‌సిటీ రైళ్లకు హాల్టింగ్ కల్పించడంతో పాటు అభివృద్ధి పనులు, వసతులు కల్పించాలని కోరారు. కేసముద్రం రైల్వే స్టేషన్‌లో మణుగూరు, ఇంటర్‌సిటీ, లింక్, గౌతమి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని కోరారు.

### కొనసాగిన వైద్యశిబిరం

**గార్ల:** మండలంలో విషజ్వరాలు ఎక్కువగా ఉన్న చిన్నకిష్టాపురం, పెద్దకిష్టాపురం పంచాయతీల్లో బుధవారం సైతం ముల్కనూరు పీహెచ్‌సీ డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాలు కొనసాగించారు. శిబిరాల్లో జ్వరపీడితుల నుంచి రక్త నమూనాలు సేకరించి మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రి ల్యాబ్‌కు పంపించారు. శిబిరంలో వేణుమాధవ్, సీహెచ్‌ఓ సక్కుబాయి, హెచ్‌ఈఓ శ్రీహరి, హెచ్‌ఎస్‌లు రాధాకృష్ణ, పద్మ పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

● ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

**నెహ్రూసెంటర్:** ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ మంత్రివర్గం తీర్మానం చేయడంతో జిల్లా కేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం మహాసభ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు, రాష్ట్ర కార్యదర్శి పాండురంగయ్య, కార్యవర్గ సభ్యుడు చీదర వీరన్న, నాయకులు సూరయ్య, గిరిధర్‌గుప్త, జంగాల సదాశివుడు, ప్రసాద్ పాల్గొన్నారు.

**మరిపెడ:** ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు తల్లాడ వెంకట్రామారావు, వుప్పల వెంకటేశ్వర్లు, వెంకట్రామనర్సయ్య, లక్ష్మీకాంతారావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రం:** ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, బుధవారం మండల కేంద్రంలోని గాంధీసెంటర్‌లో సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళీనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వోలం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కూరెల్లి సతీష్, వసంతరావు, పరమేశ్వర్, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నెహ్రూసెంటర్: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆర్యవైశ్యులు

**తొర్రూరు:** ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని హర్షిస్తూ బుధవారం డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, అమరవాది లక్ష్మీనారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రొద్దుటూరి గౌరీశంకర్, నాయకులు అనిల్‌కుమార్, అనిల్, సురేష్, రాము పాల్గొన్నారు.



కేసముద్రంలో..



తొర్రూరులో..

# నీటి ఎద్దడి నివారణకు కృషి చేయాలి

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

**కురవి:** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు సమన్వయంతో పనిచేసి నీటి ఎద్దడి నివారణ కోసం కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో ఉన్న నిధులను నీటి అవసరాలను తీర్చేందుకు వెచ్చించాలని తెలిపారు. భగీరథ నీళ్లు ఇంకా ఎన్ని రోజులకు సరిపోతాయి? నీటి ఎద్దడి నివారణకు ఎన్ని నిధులు అవసరం అవుతాయి? అనేది నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు అందజేయాలన్నారు. జీపీల్లో ఉన్న నిధులను ఉపయోగించుకోవాలని, లేని పక్షంలో గ్రామాల్లో నీళ్ల కోసం దాతల సాయం తీసుకోవాలని తెలిపారు. మరో 15రోజుల వరకు భగీరథ నీళ్లు వస్తాయని అధికారులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. మరో 15 ఏళ్లు మేమే అధికారంలో ఉంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతి, ఎంపీడీఓ వీరబాబు, తహసీల్దార్లు సునీల్‌రెడ్డి, శారద పాల్గొన్నారు. కాగా స్థానిక ఓం ఫంక్షన్ హాల్‌లో డెస్టినీ ఫౌండేషన్ అధ్యక్షుడు కిషన్‌లాల్ రాజ్‌పుత్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

# భూ కబ్జాదారులను వదిలిపెట్టేది లేదు

● ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

**మహబూబాబాద్ రూరల్:** బీఆర్‌ఎస్ పాలనలో కబ్జా చేసిన భూముల్లో సెంటు భూమిని కూడా విడిచిపెట్టే ప్రసక్తేలేదని, మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎలాంటి భూకబ్జాలు జరగకుండా ఉక్కుపాదం మోపుతామని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రజాలిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. రజాలిపేట గ్రామంలో తనకు 500 ఓట్ల పైచిలుకు మెజార్టీ ఇచ్చినందుకు గ్రామ ప్రజలకు, పార్టీ కార్యకర్తలు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇల్లు కట్టుకునే ప్రతి నిరుపేద కుటుంబానికి కచ్చితంగా లబ్ధి చేకూరే విధంగా ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ధరణిని అడ్డుపెట్టుకుని ప్రభుత్వ భూములు కాజేశారని, భూకబ్జాదారులను వదిలిపెట్టేది లేదన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, నాయకులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, పోతురాజు రాజు, నీరుటి లక్ష్మీనారాయణ, ఎండి.ఖలీల్, బానోత్ ప్రసాద్ నాయక్, ఎడ్ల రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీనాయక్

# చైతన్యంతోనే మోసాలకు అడ్డుకట్ట

**తొర్రూరు:** వినియోగదారుల చైతన్యంతోనే మోసాలకు అడ్డుకట్ట వేయవచ్చని హనుమకొండ, మహబూబాబాద్ డీసీఐసీల అధ్యక్షులు రతన్‌సింగ్ ఠాకూర్, వింజమూరి సుధాకర్‌లు తెలిపారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డివిజన్ కేంద్రంలో వస్తు సేవల్లో మోసాలపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వినియోగదారుల హక్కులకు భంగం వాటిల్లినప్పుడు డీసీఐసీలను ఆశ్రయించి సంబంధిత సంస్థ నుంచి పరిహారం పొందవచ్చన్నారు. ప్రస్తుతం ఆహార కల్తీ, నకిలీ వస్తువులు, తూకాల్లో మోసాలు, సేవల్లో లోపాలు అధికమయ్యాయన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు సారంగపాణి, కాళిదాసు, స్థానికులు పాల్గొన్నారు.

**హక్కులను తెలుసుకోవాలి**

**మహబూబాబాద్ అర్బన్:** వినియోగదారులు తమ హక్కులు గురించి తెలుసుకోవాలని వినియోగదారుల సంక్షేమ మండలి బాధ్యులు మైస శ్రీనివాసు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సంక్షేమ మండలి బాధ్యులు సురేందర్, సుధాకర్, ఎస్‌కే జానీ, హెచ్‌ఎం గుగులోత్ కిషన్‌నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



తొర్రూరు: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీసీఐసీ ప్రతినిధులు

### చట్టాలపై అవగాహన ఉండాలి

**దంతాలపల్లి:** విద్యార్థినులకు చట్టాలపై అవగాహన ఉండాలని హెచ్‌ఎం వేణుమాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం బాలిక సాధికారత క్లబ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా హెచ్‌ఎం మాట్లాడారు. బాలికలు మనోధైర్యంతో ముందుకు వెళ్లినప్పుడే జీవితంలో పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో విజయం సాధిస్తారన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై తారచంద్, జీసీఈసీ ఇన్‌చార్జ్ ఉపాధ్యాయురాలు కవిత, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలి



గూడూరు: మాట్లాడుతున్న ఎస్సై సునంద

**గూడూరు:** నేటి ఆధునిక సమాజంలో మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని షీ టీం ఎస్సై సునంద అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం అడిషనల్ ఎస్సీ చెన్నయ్య ఆధ్వర్యంలో విద్యార్థినులకు, మహిళలు ఆపద సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎక్కడైనా.. ఎప్పుడైనా ఆపద వస్తే వెంటనే షీటీం నంబర్ 100కు డయల్ చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రతీ ఒక్కరు చిన్న పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయంలో షీటీం నంబర్లు 87126 56935, 79011 42009 సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సునీత, అధ్యాపక సిబ్బంది, ఏఎస్సై ఆనందం, బ్లూకార్ట్ పీసీ శివకుమార్, అమృనాయక్ పాల్గొన్నారు.

# ధూమపానం ఆరోగ్యానికి హానికరం

**మహబూబాబాద్ అర్బన్:** ధూమపానం ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్య స్వచ్ఛంద మిత్ర వ్యవస్థాపకులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్, కురవి జెడ్పీటీసీ బండి వెంకట్‌రెడ్డి అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని హైమా గార్డెన్‌లో బుధవారం నో స్మోకింగ్ డేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పరికిపండ్ల అశోక్, బండి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ధూమపానంతో ఊపిరితిత్తుల క్యాన్సర్, క్షయ, దీర్ఘకాలిక వ్యాధులు వస్తాయన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, కేసముద్రం వైస్ ఎంపీపీ రావుల నవీన్‌రెడ్డి, సహజ, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

**కేసముద్రం:** నో స్మోకింగ్ డే సందర్భంగా బుధవారం మండలంలోని నర్సింహులగుడెం జీపీలో గల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కొడిపాక రమేష్ మాట్లాడుతూ.. పొగ తాగడం వలన 70 రకాల క్యాన్సర్ కారకాలు శరీరంలోకి చేరుతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు పెరుమాండ్ల ప్రభాకర్ పాల్గొన్నారు.





అవగాహన కల్పిస్తున్న పరికిపండ్ల అశోక్

## సంక్షిప్త సమాచారం

**స్పోర్ట్స్ కల్చరల్ డే వేడుకలు**



**కేసముద్రం:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో స్పోర్ట్స్, కల్చరల్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పీఈటీ కొమ్ము రాజేందర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రూపారాణి, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, డ్యాన్స్‌మాస్టర్ సందీప్, ఎంపీటీసీలు రజిని, రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి**

**మహబూబాబాద్ అర్బన్:** పర్యావరణ పరిరక్షణ, మానవాళి మనుగడకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని గాదెరుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్ డైరెక్టర్స్ రీనాగోపికృష్ణ, రజితమాధవ్, ప్రిన్సిపాల్ కమ్మగాని కృష్ణమూర్తి అన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.

**వాటర్ బాటిళ్ల పంపిణీ**

**మరిపెడ రూరల్:** మండలం చిల్లంచర్ల ఉన్నత పాఠశాలలోని 20మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను దాత సునీతారెడ్డి బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జయ, మేకల కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కురవికి భక్తుల పాదయాత్ర**

**కురవి:** భద్రాద్రికొత్తగూడెం జిల్లా గుండాలకు చెందిన ఎల్లబోయిన రవి, మేకల కృష్ణలు పాదయాత్ర చేసుకుంటు బుధవారం తెల్లవారుజామున కురవి వీరభద్రస్వామి ఆలయానికి చేరుకున్నారు. సోమవారం తెల్లవారుజామున పాదయాత్ర ప్రారంభించారు. వీరభద్రస్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**టీబీ రహిత గ్రామాలుగా లూనావత్‌తండా, నిదానపురం**

**మరిపెడ/దంతాలపల్లి:** టీబీ రహిత గ్రామాలుగా మరిపెడ మండలంలోని లూనావత్‌తండా, దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల ఆరోగ్య ఉపకేంద్రం ఆమ్లేట్ నిదానపురం గ్రామాన్ని ప్రకటించినట్లు టీబీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక బుధవారం తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ గుగులోతు రవి, డాక్టర్ మానస, టీబీ సూపర్వైజర్ సుదర్శన్, సందీప్, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, అనిత, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

**పాఠశాలకు కుర్చీల అందజేత**

**నెల్లికుదురు:** ఇనుగుర్తి మండలంలోని మీఠ్యతండా ప్రాథమిక పాఠశాలకు అటవీ అభివృద్ధి సంస్థ ములుగు డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం కుర్చీలు అందించినట్లు అటవీ అభివృద్ధి సంస్థ ములుగు డివిజన్ ప్లాంటేషన్ మేనేజర్ కరుణాకర్ రావు తెలిపారు.

**కేసీఆర్‌ను కలిసిన జెడ్పీటీసీ**

**తొర్రూరు:** మాజీ సీఎం కేసీఆర్‌ను తొర్రూరు జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ బుధవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎస్సీ స్థానం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా తనను పరిశీలించాలని వినతిపత్రం అందించారు.

**ఇసుక ట్రాక్టర్ పట్టివేత**

**గార్ల:** గార్ల సమీపంలోని పాకాల ఏటి నుంచి బయ్యారం మండలానికి చెందిన పలస లక్ష్మయ్య అక్రమంగా ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తూ బుధవారం పోలీసులకు పట్టుబడ్డాడు. ఈమేరకు ఎస్సై జీనత్‌కుమార్ ట్రాక్టర్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలి**

**డోర్నకల్:** వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకొని సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ డీఈ రమేష్ కోరారు. డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని రాజుతండాలో బుధవారం పర్యటించిన రమేష్ విద్యుత్ సబ్సిడీపై స్థానికులకు అవగాహన కల్పించారు.

**పడమటిగడ్డ తండా సందర్శన**

**నెల్లికుదురు:** మండంలోలని మేచరాజుపల్లి శివారు పడమటి గడ్డ తండాలో పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రపోజల్ పంపించినట్లు తహసీల్దార్ రాజు అన్నారు. బుధవారం పడమటి గడ్డ తండాను సందర్శించి పరిశీలించారు.

**ఇంటింటి సర్వే**

**నెల్లికుదురు:** కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వనాకర్‌రెడ్డి అన్నారు. కుష్ఠు వ్యాధి గుర్తింపు ఉద్యమం సందర్భంగా ఈనెల 11నుంచి 24వరకు వివిధ గ్రామాలల్లో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు**

**డోర్నకల్:** మండలంలోని వెన్నారం గ్రామ సీతారామచంద్రస్వామి ఆలయంలో బుధవారం ధ్వజస్తంభ, దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు వైభవంగా జరిగాయి. మహాగణపతి, ఆంజనేయస్వామి, నాగేంద్రస్వామి, ముత్యాలమ్మ తల్లి, నవగ్రహాలు, శివలింగం, కట్టమైసమ్మతల్లి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ వేడుకలకు హాజరయ్యారు.

**ఆర్థికసాయం**

**కేసముద్రం:** ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆటోడ్రైవర్ వీరన్న అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బుధవారం బాధిత కుటుంబానికి ఆటోడ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయాన్ని బుధవారం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వెంకటసాయిలు, కృష్ణ, యాకయ్య, చిన్నిరాజేష్, యాకయ్య పాల్గొన్నారు.

**ఆలయంలో చోరీ**

**గూడూరు:** మండల కేంద్రంలోని పాకాలవాగు ఒడ్డున యాదవ సంఘం నిర్మించిన గంగమ్మ గుడిలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన బుధవారం తెలిసింది. గుడికి తాళం వేసి ఉండగా మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టారు. గంగమ్మ విగ్రహం ముక్కు పుడకతోపాటు హుండీ పగులగొట్టి అందులోని డబ్బులు ఎత్తుకెళ్లారు. యాదవ సంఘం పెద్దలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వ్యవసాయ గోడౌన్ పక్కన ఓ వ్యక్తి ఇంట్లో ఉన్న ద్విచక్రవాహనాన్ని కొద్ది దూరం తీసుకెళ్లి హ్యాండిల్ లాక్ రాకపోవడంతో వాహనాన్ని అక్కడే వదిలి వెళ్లినట్లు ఫిర్యాదు చేశారు.

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**

**పెద్దవంగర:** మండలంలోని అవుతాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల్లో స్వయంపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు హెచ్‌ఎం ఇంద్రసేనా రెడ్డి బహుమతులు అందజేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



డోర్నకల్: సీసీ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

**డోర్నకల్:** మండలంలోని హూన్యాతండాలో రూ.10లక్షల ఉపాధి నిధులతో చేపట్టిన సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు డీజే శ్రీను, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్, నాయకులు కాశీరాం, దేవ్‌సింగ్, శ్రీను, లాలు, బాష్‌సింగ్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్‌తోనే తండాల అభివృద్ధి**

**మరిపెడ రూరల్:** కాంగ్రెస్ పార్టీతోనే గిరిజన తండాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు భావుసింగ్ అన్నారు. మండలంలోని స్టేజితండా గ్రామ పంచాయతీ పరిధిలోని కుడియా తండాలో రూ.5లక్షల సీసీ రోడ్డు పనులను భావుసింగ్ బుధవారం ప్రారంభించాడు. కార్యక్రమంలో నాయకులు సాయి, సుమన్, సురేష్ పాల్గొన్నారు.

**తొర్రూరు రూరల్:** మండలంలోని వెలికట్ట గ్రామంలో ఈజీఎస్ ద్వారా మంజూరై రూ.30లక్షల సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రతికంఠం దేవేందర్‌రాజు, నాయకులు వడ్లకొండ యాకయ్య, కనుకుంట్ల కుమార్, దీకొండ రాధిక, వడ్లకొండ వెంకటసాయిలు పాల్గొన్నారు.

# 'పది' విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**మహబూబాబాద్ రూరల్:** మండలంలోని పర్వతగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం లింగమూర్తి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని రూరల్ సీఐ సర్వయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మందుల శ్రీరాములు, చిట్టిబాబు, శంతన్ రామరాజు, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

**కేసముద్రం:** కేసముద్రంవిలేజ్ జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో నోడల్ హెచ్‌ఎం జగన్మోహన్ రెడ్డి, నర్సయ్య, రాజు, రఘోత్తంరెడ్డి పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న సీఐ

**బయ్యారం:** బయ్యారంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు జేసీజీఎం జీసస్ క్రైస్ట్ గాస్పల్ మిస్సీస్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ప్రశాంత్, హెచ్‌ఎం దేవేంద్రాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'పది' విద్యార్థులకు వీడ్కోలు

**మహబూబాబాద్ అర్బన్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భూక్య సిరినాయక్, రిటైర్డ్ ఎంఈఓ నల్లా లింగయ్య, ఉపాధ్యాయులు వాసుదేవ్, వెంకన్న, భరత్‌వ్యాస్, ప్రతిభా, లత, అశోక్‌రెడ్డి, రామ్మోహన్‌రావు, శ్రీదేవి, కల్యాణి పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో..

**దంతాలపల్లి:** మండలంలోని కుమ్మరికుంట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరాజయ్య, స్టాఫ్ సెక్రటరీ హర్షవర్దన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, రమేష్, శోభారాణి, ఏకసాయిలు, శ్రీనువాస్ పాల్గొన్నారు.

**తొర్రూరు రూరల్:** మండలంలోని గుర్తూరు గ్రామంలోని మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, హెచ్‌ఎం భాస్కరాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వందశాతం ఫలితాలు సాధించాలి**

**కురవి:** పదో తరగతి విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని కురవి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత హెచ్‌ఎం డీసీఎస్ శర్మ అన్నారు. బుధవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓ పద్మ, ఉపాధ్యాయులు వెంకన్న, భద్రు, అనిల్‌కుమార్, రవి, మంగిలాల్, ధర్మ, కరంచంద్, బాలరాజు, శ్రీను, గోవర్దన్ పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న వివాహిత మృతి

**మహబుబాబాద్ రూరల్:** మండలంలోని ఇందిరానగర్ జీపీ పరిధిలోని చంద్రుతండాకు చెందిన ఓ వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రూరల్ ఎస్సై వి.దీపికరెడ్డి బుధవారం తెలిపారు. తండాకు చెందిన మాలోత్ అనిత (25)కు భర్త నరేష్, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా వారికి నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. సాగు కోసం రూ.4.30లక్షలు అప్పు చేసి, అందులో రూ.2లక్షల అప్పు తీర్చారు. మిగిలిన అప్పులు చెల్లించేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులతో అనిత మనోవేదనకు గురై ఆదివారం మధ్యాహ్నం ఇంటి వద్ద గడ్డి మందుతాగి ఆత్మహత్యయత్నానికి పాల్పపడింది. గమనించిన స్థానికులు ఆమెను వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. భర్త నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## మాజీ మంత్రి వ్యాఖ్యలు దురదృష్టకరం

**తొర్రూరు:** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిపై మాజీ మంత్రి ఎర్రబెల్లి వ్యాఖ్యలు దురదృష్టకరమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడారు. అభివృద్ధిపై పాలకుర్తి ఎమ్మెల్యేకు అవగాహన లేదనడం ఎర్రబెల్లి అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు మల్లేశం, సోమన్న, బిక్షంగౌడ్ పాల్గొన్నారు.